ప్రజాశక్తి

గురువారం 27 ఏప్రిల్ 2023

5

విజయనగరం

ఎసిబికి చిక్కిన హౌసింగ్ ఎఇ

ప్రజాశక్తి-తెర్లాం

మండలంలో గృహ నిర్మాణశాఖ ఎఇ ఎం.వెంకటేశ్వరరావు బుధవారం తమ కార్యాలయంలో ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుబడ్డారు. కున్నారు. మండలంలోని కాలంరాజుపేట గ్రామానికి చెందిన బొద్దాన పార్వతి, ఇప్పిలి ఈశ్వరమ్మ, పైడమ్మ, వసంత, బొద్దాన సన్యాసమ్మలకు జగనన్న కాలనీ ఇల్లు మంజూరయ్యాయి. ఇళ్ల నిర్మాణానికి బిల్లుకు ఒక్కొక్క ఇంటికి రూ.30వేలు ఇవ్వాలని ఎఇ డిమాండ్ చేశారు. గతంలో ఒక్కో ఇంటికి కొంత మొత్తం చెల్లించారు. మిగతా రూ.20వేలు బుధవారం ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈనేపథ్యంలో ఇప్పిలి ఈశ్వరమ్మ బంధువు రామకృష్ణ ఎసిబి టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేశాడు. అవినీతి నిరోధశాఖ డిజి రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఆదేశాలతో డిఎస్‌పి పి.రామచంద్రరావు ఆధ్వర్యంలో సిఐలు మహేష్, రమణ, మహేశ్వర రావు, ఇద్దరు ఎస్ఐలు నిఘా వేశారు. గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో ఎఇ వెంకటేశ్వరరావు రూ.20వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

- రాష్ట్రంలోనే జిల్లాకు ఆఖరి స్థానం
- 47 శాతంతో ప్రథమ ఇంటర్‌లో 12వ స్థానం
- ద్వితీయ ఇంటర్‌లో 57 శాతంతో ఆఖరు స్థానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎప్పటిలాగే ఈఏడాది కూడా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలికలదే పైచేయి అయ్యింది. అయితే ఫలితాల సాధనలో ప్రథమ ఇంటర్‌లో విజయనగరం ఉమ్మడి జిల్లా 12వ స్థానంలో నిలవగా, ద్వితీయ ఇంటర్‌లో ఆఖరిస్థానంలో నిలిచింది. ప్రథమ ఇంటర్ లో జనరల్ విద్యార్థులు 18187 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 8603 మంది ఉత్తీర్ణులై 47శాతం ఫలితాలు నమోదు చేశారు. ఒకేషనల్ విద్యార్థులు 4163 మంది హాజరు కాగా, 1909మంది ఉత్తీర్ణులై 46శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో జనరల్ విద్యార్థులు 17,113మంది హాజరు కాగా వారిలో 9815మంది ఉత్తీర్ణులై 57శాతం ఫలితాలు నమోదు చేశారు. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో అవే స్థానాలు కొనసాగు తున్నప్పటికీ గత ఏడాది కంటే ప్రథమ ఇంటర్‌లో 5శాతం, ద్వితీయ ఇంటర్‌లో 4శాతం ఫలితాలు పెరిగి కొంత ఊరట లభించింది.

విజయనగరం ఆర్‌కె జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో జి.వెంకట సతీష్ 984, వి.సాయిప్రసాద్ 981 మార్కులు సాధించారు. ప్రథమ ఇంటర్‌లో పి.సాయితేజ 458, కల్యాణ్‌గౌతమ్ 438 మార్కులు సాధించారు. విశాఖలోని శ్రీచైతన్య కళాశాలలో చదివిని నగరానికి చెందిన పాల్తేరు తిరుమల దుర్గా కవిత ద్వితీయ ఇంటర్ బైపిసిలో 936 మార్కులు సాధించింది. ఆమెను తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో వాసు విజయభేరి

బొబ్బిలి : ఇంటర్ ఫలితాల్లో వాసు జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపిసిలో ఎం. ప్రణతి 988, ఎన్. మంజుల 982, డి.చంద్ర 980 మార్కులు సాధించగా బైపిసిలో ఆర్.సంతోషి 982 మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో సిహెచ్ పావని 464, వి.వరుణ్ 462, వి.వినయ్ 461, ఆర్.భార్గవి 460 మార్కులు సాధించగా బైపిసిలో ఆర్.జ్యోతి 426, వి.ఊర్మిళ 413 మార్కులు సాదించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు, వ్యవస్థాపకులు రౌతు రామమూర్తి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

బొబ్బిలి : 988 మార్కులు సాధించిన ప్రణతిని అభినందిస్తున్న కరస్పాండెంట్

విద్వాన్ విజయకేతనం

ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బంకురు పార్వతి 986, ఎవిఎస్ వైష్ణవి 986, బైపిసిలో పక్కి సాయిప్రవల్లిక 986 మార్కులు సాదించారు. ప్రథమ ఇంటర్‌లో ఎంపిసిలో గెంబలి సాయిలక్ష్మీ 463, గొట్టాపు చరణ్ సాయి 462, బైపిసిలో బొంతు సాయిహర్షిత 433 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎం.వేణుగోపాలనాయుడు, ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మీప్రసాద్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

మోడీ ఓటమితోనే ప్రభుత్వరంగానికి రక్షణ

ప్రచారభేరి సభలో తమ్మినేని సూర్యనారాయణ

ప్రజాశక్తి-వంగర

దేశంలోని మోడీ ప్రభుత్వాన్ని ఓడించడం ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోగలమని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య అన్నారు. రాష్ట్రంలో బిజెపికి మద్దతు పలుకుతున్న పార్టీలు ప్రజలకు ద్రోహం చేయడమేనని అన్నారు. ప్రచారభేరిలో భాగంగా రాజాం మార్కెట్ యార్డులో బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకర్రావు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి శూన్యమని, ప్రజల ఆస్తులైన ప్రభుత్వరంగ సంస్థలను అదాని, అంబానీలకు గుంపగుత్తగా అమ్మేస్తున్నారని అన్నారు. గో రక్షణ పేరుతో నిత్యం దళిత,గిరిజనులపై నిత్యం దాడులు చేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఏడాది 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మోడీ హటావో దేశ బచావో నినాదంతో ప్రజలందరూ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపు నిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులమయం చేసి సంక్షేమం లేకుండా రాష్ట్రాన్ని 40 ఏళ్ల అభివృద్ధి వెనక్కి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సురేష్, విశ్వనాథం, త్రినాధ్, సిపిఐ నాయకులు నీలకంఠేశ్వర రావు, కనకరాజు, పి.కృష్ణ, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

తలగాం దళితుల భూసమస్య పరిష్కారించాలి

తలగాం దళితుల భూ సమస్య పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం తహాశీల్దార్ డి. ఐజాక్‌కు బుధవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలగాం గ్రామానికి చెందిన దళితులు ఆ గ్రామ పరిధిలో సర్వే నెంబరు 6లో 16.73 ఎకరాల భూమిని సాగు చేసుకుంటే ఆ భూములో వేరే గ్రామాలకు చెందిన అగ్రకుల భూస్వాములకు డి పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వెంటనే వాటిని రద్దుచేసి తలగాం దళితులకు సాగు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. తహాశీల్దార్ స్పందించి ఆర్‌డిఒకు తెలియజేసి దళితులకు న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సురేష్, పి.విశ్వనాథం, ఎం.త్రినాధ్, దళితులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

రిజర్వేషన్ల పై దాడి తగదు

వేపాడ : బిజెపి కేంద్ర మంత్రి అమిత్‌షా బహిరంగ సభల్లో ముస్లింల రిజర్వేషన్ తీసేస్తామని చెప్పడం దేశంలో ఉన్న మైనార్టీలు, పేద బడుగు ప్రజలపై దాడి చేయడమేనని సిపిఎం జిల్లా నాయకులు జగన్ అన్నారు. వేపాడ, వల్లంపూడి, ఆకుల సీతంపేట, సోంపురం, బొద్దాం, ఎస్‌కోట, సీతారాంపురం, కేజీపూడి గ్రామాల్లో బుధవారం ప్రచార భేరీ నిర్వహించారు. బిజెపి మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు దేశంలో అల్లకల్లోలం సృష్టిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో దేశం నుండి బిజెపిని సాగనంపి, రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకుందామని పిలుపు నిచ్చారు.

ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్ఎఫ్ఐ అంటే పోరాటాల్లోనే కాదు విద్యార్థులకు ఉపయోగపడేలా, వారి మేధో సంపత్తి పరీక్షించుకునే విధంగా మోడల్ ఎంసెట్ వంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు అన్నారు. బుధవారం సీతం కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన నిర్వహించిన మోడల్ ఎంసెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులను అభినందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాము మాట్లాడుతూ గత పదేళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంసెట్ పరీక్షపై భయాన్ని పోగొట్టడం కోసం మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 25 నుంచి 30వరకు వివిధ కేంద్రాల్లో మోడల్ ఎంసెట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షను జిల్లా వ్యాప్తంగా 1500 మంది విద్యార్థులు రాస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవికుమార్, మణికంఠ, తిరుపతి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయులు

అక్రమ సస్పెన్షన్లపై ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఫాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పిలుపుమేరకు బుధవారం సాయంత్రం జిల్లా పదో తరగతి మూల్యాంకనం కేంద్రం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ప్యాఫ్టో చైర్మన్ బి.మహేశ్వరరావు, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ రమేష్ పట్నాయక్, శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు ఈశ్వరరావు, బుకారిబాబు, ఈశ్వరరావు, సన్యాసిరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలని, యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. వెంటనే విద్యా శాఖ మంత్రి కలుగుచేసుకొని అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు డి.రాము తదితరులు పాల్గొన్నారు.

సేవలను విస్తృతం చేయండి : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సచివాలయ ఔన్నత్యాన్ని మరింతగా మెరుగుపరిచి ప్రజాసేవలను విస్తృతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. శ్రీరాముల నాయుడు కార్యదర్శులకు ఆదేశించారు బుధవారం పలు సచివాలయాల కార్యదర్శులతో మజ్జిపేటలోని 43వ నెంబర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యదర్శులు రికార్డులు నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో పారదర్శకత ఉండాలన్నారు. సచివాలయాల తనిఖీలలో అధికారులకు సమగ్ర వివరాలను అందించాలన్నారు.

నైపుణ్య కోర్సులపై దృష్టి పెట్టాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రస్తుతం టెక్నాలజీ పెరగడంతో యువత పెడదారి పట్టకుండా నైపుణ్య కోర్సులపై దృష్టి పెట్టాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు.న్నారు. ఏది మంచి, ఏది చెడు అని విశ్లేషించుకొని తమ కెరీర్ కు నష్టం కలగకుండా చూసుకుంటూ యువత ఆరోగ్యకరమైన సమాజానికి నడుం కట్టాలని పేర్కొన్నారు. కొండకరకాం వద్ద గల గిరిజన విశ్వవిద్యాలయం లో బుధవారం విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై సెమినార్ నిర్వహించారు. సెమినార్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఇలాంటి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణలు వారి కెరీర్‌లో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు వత్తిడిని తట్టుకునే శక్తిని పెంచుకోవాలని, సెల్ఫ్ మోటివేషన్‌ను మించినది మరొకటి లేదని అన్నారు. బాల్య వివాహాలు, చదువు మానివేయడం అన్నిటికీ పేదరికమే కారణం అవుతోందని, ఈ పేదరికాన్ని జయించి అందరూ చదువుకునేలా ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఈ వ్యవస్థను మార్చడం లో యువత కీలక పాత్ర వహించాలని అన్నారు. సభాధ్యక్షత వహించిన గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కట్టిమణి మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని సాధించడమే కర్తవ్యంగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో లెండి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తమ్మినేని హరిబాబు, బయో టెక్ డిపార్టుమెంటు హెచ్‌ఒడి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దివ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ఎన్ఎడి పాల్ తదితరులు కెపాసిటీ బిల్డింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన కలిగించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి పద్మ

లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి

లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. స్థానిక గిరిజన యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మగవారు మారాలని ఈ తరం ఆడ పిల్లలు కోరుకుంటున్నారని, సమాజం లో సగ భాగమైన ఆడవారిని హేళన చేస్తూ, అవమానిస్తే ఆ సమాజం ఎలా ముందుకు నడుస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయని, ఆడవారి గురించి ఆలోచన చేయని విజనరీ ఎందుకని ఎద్దేవా చేసారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మహిళలకు సమాన అవకాశాలను కల్పించారని, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, వారి జీవితాల్లో అనేక మార్పులు సంభవించాయని అన్నారు.

వికలాంగులకు అన్ని విధాలా సహకారం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలని కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల ప్రయోజనాలను, హక్కులను కాపాడే విధంగా ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమె అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అన్ని రకాల పథకాల ప్రయోజనాలు, ఆర్థిక ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయితీపై అందే పథకాల గురించి బ్యాంకు రుణాల గురించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి సహకారం అందించాలని చెప్పారు. అన్ని కార్యాలయాల్లో ప్రత్యేక అవసరాల గల వారిని గుర్తించి వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయాలని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులను కలెక్టర్ ఆదేశించారు. మిగతా విభాగాల్లో ఖాళీల వివరాలు తెలుపుతూ నివేదికలు తయారు చేయాలన్నారు. సదరం స్లాట్ గురించి అవగాహన కల్పించాలని, ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేటప్పుడు నియమావళి పాటించాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ చెవిటి, మూగ వికలాంగుల సమాచార మార్పిడి కోసం ప్రత్యేక యాప్‌లు ఉన్నాయని వాటిని వినియోగించాలని సూచించారు. అన్ని రకాల పథకాలు అర్హులైన వారికి వర్తించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జగదీష్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రవూఫ్‌ను సన్మానిస్తున్న తిరుమల ఆస్పత్రి వైద్యులు

సామాన్యులకు అధునాతన వైద్య సేవలే లక్ష్యం

తిరుమల మెడికోవర్ ఆస్పత్రి ఎమ్‌డి తిరుమలప్రసాద్

ప్రజాశక్తి-విజయనగరం

సామాన్య ప్రజలకు అధునాత కార్పొరేట్ వైద్య సేవలు అందిండమే తమ లక్ష్యమని తిరుమల మెడికోవర్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ కె. తిరుమల ప్రసాద్ అన్నారు. తిరుమల ఆసుపత్రిలో కార్డియాక్ విభాగం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడారు. కార్డియాలజీ విభాగం ఏర్పాటైన తరువాత ఇప్పటివరకు 8వందల వరకు గుండె శస్త్రచికిత్సలు చేశామని తెలిపారు. పేదలు తిరుమల మెడికోవర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అన్ని కార్డియాక్, కార్డియోథొరాసిక్‌సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్డియోథొరాసిక్ విభాగం డాక్టర్‌కరుణాకర్ పాడే మాట్లాడుతూ గుండెకు సంబంధించి అందుబాటులో అధునాతన వైద్య సేవలను వివరించారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డా.శరత్ కుమార్ పాత్ర కార్డియోథొరాసిక్ సర్జరీల రకాలను వివరించారు. సమావేశంలో ఐసియు ఇంచార్జి డాక్టర్ రామారావు, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ వాసుబాబు, కార్డియాక్ ఎనస్తీసియా డాక్టర్ దుర్గాప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్ మహేష్, సెంటర్ హెడ్ వివిఎస్ పద్మకుమార్, ఎఒ నారాయణ, ఇతర కార్డియాక్ విభాగం వైద్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వచ్ఛంద రక్తదాత అబ్దుల్ రావూఫ్‌ను సత్కరించారు.

వసతి దీవెనతో 43,980 మందికి లబ్ధి

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం

పేద పిల్లల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా విద్యా రంగానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యా సంబంధిత పథకాలను అమలు చేస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జగనన్న అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన పథకాల ద్వారా అనేక ఆర్థిక ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు. నాడు పాదయాత్రలో భాగంగా ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న వసతి దీవెన మొదటి విడత నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా నార్పల నుంచి బుధవారం మీట నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిసిఎంఎస్ ఛైర్ పర్సన్ అవనాపు భావన, విద్యార్థులు వారి తల్లులు కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. అనంతరం జిల్లా నుంచి లబ్ధి పొందిన విద్యార్థులకు రూ.42 కోట్ల విలువ గల మెగా చెక్కును జెడ్‌పి చైర్మన్, కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ పోడియం వద్ద జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి విడతలో భాగంగా ఉమ్మడి జిల్లాకు సంబంధించి 61,298 మంది విద్యార్థులకు రూ.58 కోట్లు ఆర్థిక లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి 43,980 మంది తల్లుల ఖాతాల్లో రూ.42 కోట్ల జమ అయ్యాయని వివరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డిడి రత్నం, ట్రైబెల్ వెల్ఫేర్ డిడి చంద్రశేఖర్, బిసి వెల్ఫేర్ అధికారి సుదర్శన్ రావు, మైనారిటీ వెల్ఫేర్ అధికారిణి లావణ్య, అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న జెడ్‌పి చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్సీ

పచ్చదనం పేరుతో అవినీతి

- రికార్డుల్లో మొక్కలు.. జేబులో డబ్బులు
- సామాజిక తనిఖీ ప్రజావేదికలో బట్టబయలు

ప్రజాశక్తి- మెంటాడ

పచ్చ దనం పేరుతో 30 గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల విషయంలో భారీ కుంభకోణం జరిగిందని డిఆర్‌పిలు వెల్లడించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ త్రివిక్రమరావు అధ్యక్షతన బుధవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. రికార్డులలో 100 మొక్కలు నాటితే క్షేత్రస్థాయిలో ఐదు నుంచి పది మొక్కలు మాత్రమే బతికి ఉన్నట్లు డిఆర్‌పిలు గుర్తించారన్నారు. గతేడాది నాటిన మొక్కలు ఈఏడాదికి బతికి ఉన్న దాఖలాలు ఎక్కడా కనిపించలేదని చెప్పారు. నాటిన మొక్కలకు వాటరింగ్ లేకపోవడం, మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఇలా జరిగిందన్నారు. మొక్కలు లేకపోయినా లక్షల్లో బిల్లులు చెల్లించడంతో అవినీతి జరిగినట్లు తెలుస్తోందన్నారు. పనులు జరిగిన చోట ఉపాధి బోర్డులు ఏర్పాటు చేయకపోవడం సామాజిక తనిఖీల్లో వెల్లడైందన్నారు. ఈ సందర్భంగా ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు? ఏ మేరకు రికవరీలు రాశారు? అని సామాజిక తనిఖీ అధికారులను స్థానిక విలేకరులు వివరణ కోరగా లోటుపాట్లను పది రోజుల్లో సర్దుబాటు చేసుకోవాలని ఉపాధి అధికారులకు సూచించామని ఎపిఒ వి.వి.వి. ఎస్. లక్ష్మణరావు, డివి.ఒ. రవీంద్రనాథ్, ఏపీడి జనార్దన్ రావు, ఎస్ఆర్‌పి, కె.వి.అప్పల నాయుడు, ఎపిఒ చిన్నప్పయ్య వివరణ ఇచ్చారు. ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు, పి. దుర్గా, మండల సచివాలయ కన్వీనర్ త్రినాధ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సిబ్బంది

రైతులకు నవధాన్యాలు పంపిణీ

కొత్తవలస: మండలంలోని గనిశెట్టిపాలెం గ్రామంలో రైతులకు బుధవారం ఉచితంగా నవధాన్యాలు పంపిణీ చేశారు. ఎపిఎం వెంకటరమణ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళ రైతులకు ఉచితంగా నవధాన్యాలు, కొర్రలు, సజ్జలు, రాగులు, జొన్నలు, జనుములు, జీలుగు, పిల్లిపెసర, ఉలవలు, పెసలు, మినుములు, కొమ్ము సెనగలు, నువ్వులు, ఆముదం, బొబ్బర్లు, తోటకూర, గోంగూర, పాలకూర, బెండ, బీర, ఆనప, గోరు చిక్కుడు, పొడుగు చిక్కుడు, దోస, ముల్లంగి, సుగంధ ద్రవ్యాలు – ఆవాలు, మెంతులు, ధనియాలు విత్తనాలు అందించామన్నారు. నువ్వుల్లో అంతర పంటల్లో భాగంగా తొమ్మిది రకాల విత్తనాలు పంపిణీ చేసామని తెలిపారు. చీడ పీడల నివారణకు సామూహికంగా పేడ, మూత్రం, ఇంగువ ద్రావణం తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఎ లక్ష్మి, ఎపిఎస్ సిబ్బంది శ్రావ్య, డి. లక్ష్మీ, మహిళా రైతులు పాల్గొన్నారు.

సూక్ష్మ సేద్యం రైతుకు లాభదాయకం

శృంగవరపుకోట: సూక్ష్మ సేద్యం రైతుకు ఎంతో లాభదాయకమని తక్కువ పెట్టుబడి, తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంట సాగు చేయవచ్చునని ఎపి ఎంఐపి పిఒ టివిఎన్ లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని అలుగుబిల్లి గ్రామానికి చెందిన లగుడు రామకృష్ణ అనే రైతు ఏర్పాటు చేసిన బిందు సేద్యం యూనిట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి, జీడి మామిడి, సపోటా, కొబ్బరి, ఆయిల్ పామ్, కూరగాయలు పంటల సాగుకు బిందు తుంపర్ల సేద్య పద్ధతులు అనువైనవన్నారు. బిందు తుంపర్ల సేద్యం కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయకులు జి. శ్రీకాంత్, ఎమ్ఐ ఇంజనీర్ శ్రీనివాసరావు, మూర్తి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చొల్లంగిపేటలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'

డెంకాడ : మండలం లోని చోల్లంగిపేటలో మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖర్ ఆధ్వర్య ంలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు ఇప్పటికే ఆ పార్టీని, ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లె భాస్కరరావు, నాయకులు కలిదిండి పాణిరాజు, జగదీష్, బగ్గ లక్ష్మణరావు, ఎడ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లేని పంచాయతీలకు అవార్డులా?

నెల్లిమర్ల : కనీసం అభివృద్ధికి నోచుకోని పంచాయతీలకు ప్రభుత్వం అభివృద్ధి జరిగినట్లు అవార్డులు ఇవ్వడం సిగ్గుచేటని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూర్లే శ్రీధర్ అన్నారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి పంచాయతీ వ్యవస్థ అత్యంత దుర్భరమైన పరిస్థితిలోకి వెళ్లిందని, కనీసం మంచినీటి కోసం పంపుసెట్ రిపేర్ చేయించడానికి కూడా నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు పక్కన శుభ్రం చెయ్యిద్దామంటే పంచాయతీ సిబ్బందికే జీతాలు చెల్లించలేని స్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే గ్రామాలను అభివృద్ధి చేసిన తరువాత అవార్డులు ప్రకటిస్తే బాగుంటుందన్నారు. కేవలం ఆ పార్టీ సర్పంచుల మెప్పుకోసమే ఈ అవార్డులు ఇచ్చారని ఆరోపించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

బొండపల్లి : మండలంలోని నెలివాడలో సెంచూరియన్ యూనివర్శిటీకి చెందిన అగ్రికల్చర్ బిఎస్సి నాలుగో సంవత్సరం విద్యార్థి తాళ్లపూడి మౌనిక సహజ ఎరువులు వాడకంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలకు ఎటువంటి రసాయన ఎరువులూ వినియోగించకూడదన్నారు. ద్రవ జీవామృతాలు తయారు చేసి ఎకరాకు 800 లీటర్లు వాడితే మంచి దిగుబడి వస్తుందన్నారు. అనంతరం రైతులకు ద్రవ జీవామృతం, ఘన జీవామృతం తయారీపై వివరించారు.

వికలాంగుల గుర్తింపు శిబిరం ఏర్పాటు

కొత్తవలస : గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీకి గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ బాల సూర్యారావు మాట్లాడుతూ వికలాంగుల పట్ల ప్రేమతో పరికరాలను ఉచితంగా ఇవ్వడం గొప్ప విషయమన్నారు. రెండు రోజులు వికలాంగులను గుర్తించే ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో గుర్తించిన వికలాంగులకు వీల్ చైర్స్, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, 12 రకాల అవయవాల అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు జగదీష్ బాబు, కలకత్తా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో ఎంఇఒ సమావేశం

వేపాడ : స్థానిక విద్యాశాఖ వనరుల కార్యాలయంలో బుధవారం ఎంఇఒ జి. శ్రీదేవి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎలా ఉండాలి? పాఠాలు ఎలా బోధించాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వహణపైన కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల రీసోర్స్ పర్సన్ మోహన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం

వేపాడ : కేంద్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి అమలు చేస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎపిజివిబి మేనేజర్ కె.అజిత్ కుమార్ కోరారు. మహిళా సంఘ సభ్యులు బ్యాంకు ఖాతాకుదారులకు బుధవారం కృష్ణరాయుడుపేట గ్రామంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో 18 నుండి 50 సంవత్సరాలు లోపు వారంతా వార్షిక ప్రీమియం రూ.436 చెల్లించి రెండు లక్షలు జీవిత బీమా సౌకర్యం పొందవచ్చునన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో కేవలం రూ.20 చెల్లించి రెండు లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చునన్నారు. 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వారంతా అర్హులేనన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన అంగవైకల్యానికి భీమా వర్తిస్తుందన్నారు ఈ రెండు పథకాలు ఖాతాదారులకు ఆటో డెబిట్ ద్వారా ప్రీయం చెల్లించే అవకాశం ఉందన్నారు. ఈ రెండు బీమా పథకాలు కాలపరిమితి ఏటా జూన్ ఒకటో తారీకు నుండి మే 31వ తేదీ వరకు వర్తిస్తుందన్నారు. మన బ్యాంకు పరిధిలో ఉన్న ఎస్‌హెచ్‌సి గ్రూపులు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. తీసుకున్న పంట రుణాలు ఏడాదిలోపు చెల్లిస్తే పావలా వడ్డీ వర్తిస్తుందన్నారు. తీసుకున్న రుణానికి ఏడాది దాటిపోతే వడ్డీ పద్నాలుగు శాతం పడుతుందని తెలిపారు. శ్రీనిధి రుణం చెల్లించిన సభ్యులు తప్పకుండా రసీదు పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలబాబు, వివిఒ లీలా, సిఎస్‌పిలు, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘ సభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కారు ఢీకొని విద్యార్థి మృతి

గరివిడి: మండలంలోని కొండపాలెం గ్రామానికి చెందిన సారిక మదన్(11)ను కారు ఢీ కొనడంతో మృతి చెందాడు. కందిపేటలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఈ ఏడాది ఆరో తరగతిలో చేరాలని బుధవారం అతని తల్లి సారిక సంతోషితో కలిసి గరివిడిలోని ఒక ప్రయివేటు పాఠశాలకు వెళ్లారు. అక్కడి నుంచి స్వగ్రామం మదన్ సైకిల్ పై వస్తుండగా గరివిడి శ్రీరామ కాలేజీ ఎదురుగా వెనక నుండి కారు వచ్చి బలంగా ఢీకొనడంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే చీపురుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మదన్‌తో పాటు ఈ ప్రమాదంలో రౌతు స్వప్నకి బలమైన గాయాలయ్యాయి. ఈ సంఘటన ప్రత్యక్షంగా చూసిన తల్లి చెప్పలేని మనో వేదానికి గురైంది. విషయం తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య విద్యార్థులకు గాయాలు

లక్కవరపుకోట: విశాఖ – అరకు ప్రధాన రహదారిలో గల మండలంలోని చిన్నహర్జున వీధి సమీపంలో నిర్మిస్తున్న మధుము వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ వైద్య కళాశాల విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ముంబాయికి చెందిన మహమ్మద్ నవాజ్, జి చిన్మయి కాకినాడ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నారు. వీరు విశాఖలోని ద్విచక్ర వాహనం అద్దెకు తీసుకుని అరకు ప్రాంతాన్ని వీక్షించేందుకు వెళుతుండగా ఎల్ కోట మధుం వద్దకు వచ్చేసరికి కంకర రాళ్ళను తప్పించబోయే క్రమంలో ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో పడిపోయారు. చిన్మయికి ముఖము, చెయ్యి, భుజాలపై గాయాలవగా నవాజ్‌కు చెయ్యి, నడుము భాగాలలో గాయాలయ్యాయి. క్షతగాత్రులకు స్థానిక పిహెచ్‌సి డాక్టర్ పివి మురళీకృష్ణ వైద్య సేవలందించారు.

ఎస్‌డబ్ల్యుపిసి నిర్వహణ 'చెత్త'

● చంపావతిలో వేస్తున్న చెత్తాచెదారం ● గ్రీన్ అంబాసిడర్లకు అవగాహన కల్పించని అధికారులు

ప్రజాశక్తి– మెంటాడ

మెంటాడ గ్రామ పంచాయతీలోని ఎస్‌డబ్ల్యుపి కేంద్రం నిర్వహణ అధ్వన్నంగా ఉంది. ప్రతిరోజూ గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్‌డబ్ల్యుపిసికి తరలించకుండా చంపావతి నదీ గర్భంలో పోస్తున్నారు. ఫలితంగా చంపావతి నది నీళ్ల కలుషితమవుతు న్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెత్త నుండి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోంది. ప్రతినిత్యం గ్రామపంచాయతీలో తడి పొడి చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లుకు సేకరించిన చెత్తను ఏమి చేయాలనే విషయంలో పంచాయతీ అధికారులు సరైన అవగాహన కల్పించడం లేదు. దీంతో సేకరించిన చెత్తను చంపావతి నదిలో పోస్తున్నారు. దీంతో నది గర్భంలో చెత్త పేరుకుపోవడంతో పాటు నీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



చంపావతి నదిలో వేసిన చెత్త పోగులు

అనారోగ్యానికి గురవుతున్న పశువులు

చంపావతి నదిలో చెత్తను వేయడం వల్ల నది నీరు కలుషితమవుతుంది. ఆ నీటినే పశువులకు వినియోగిస్తుండటం వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదీ గర్భంలో చెత్త పేరుకుపోవడంతో నీటిలో దిగడానికి భయం వేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఎస్‌డబ్ల్యుపిసిల నిర్వహణకు నిధులు ఖర్చువుతున్నాయి తప్ప లక్ష్యం నెరవేరడం లేదు. దీనికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా తెలిస్తోంది. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం కూడా కొట్టొచ్చునట్లు కనిపిస్తుంది.

లక్ష్యం పక్కదారి

గ్రామంలో సేకరించిన తడి, పొడి చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలించాలని ప్రభుత్వం గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సాలిపీధి రేవు వద్ద నిర్మించారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్‌డబ్ల్యుపి కేంద్రానికి తరలించకుండా పిహెచ్‌సికి ఎదురుగా నివాస గృహాలకు ఆనుకొని ఉన్న చంపావతి నది గర్భంలోనే వేస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు నది కలుషితమవుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చెత్త పోయవద్దని పలుమార్లు తెలియజేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్‌డబ్ల్యుపి కేంద్రానికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఎఎస్ ప్రకాశరావు

ఘనంగా షేక్‌స్పియర్ జయంతి

నెల్లిమర్ల : స్థానిక డైట్ కళాశాలలో ఆంగ్ల రచయిత షేక్ స్పియర్ జన్మదినం సందర్భంగా ఇంగ్లీష్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం డైట్ ప్రిన్సిపాల్ ఎన్. తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏఎస్ ప్రకాశ రావు, కొండకరకాం జెడ్‌పి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సిహెచ్‌విఆర్ఎస్ రాజు షేక్ స్పియర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చాత్రోపాధ్యాయులకు వ్యాసరచన, వక్తృత్వం, ఇంగ్లీష్ గ్రామర్ పరీక్ష వంటి అంశాల పై పోటీలు నిర్వహించారు. కాగా ఆంగ్ల భాష ప్రాధాన్యతపై లఘు నాటిక ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. రామ కృష్ణారావు, స్టాఫ్ సెక్రటరీ డి. ఈశ్వర రావు, కమల కుమారి, ఏ. శ్రీనివాస్, పి. రవి కుమార్, ఎం. రామకృష్ణ, కె. సూర్యా రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి – కొత్తవలస

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని అవే పార్టీ విజయానికి శ్రీరామరక్షని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, స్థానిక సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మెలస్త్రీ అప్పారావు, గొరపల్లి రవి, వై. మాధవరావు, ఎంపిటిసి కృష్ణమూర్తి, వార్డు సభ్యులు రమణ బాబు, పుసర్ల రఘు, ఏడుకొండలు, వేపాడ సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకట్రావు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

బొబ్బిలిరూరల్ : రాష్ట్రంలో ప్రతి గడపకూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏదో ఒక పథకం అందుతుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని అలజంగి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఇంటిఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును ఆరా తీశారు. గ్రామంలో స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ప్రభుత్వ సహకారంతో వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, సర్పంచ్ రేజేటి భద్రమ్మ, ఉప సర్పంచ్ పొట్నూరు లక్ష్మం నాయుడు, ఎఎంసి డైరెక్టర్ అల్లు త్రినాధ, మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, నాయకులు పూడి చిన్న, రేజేటి బుజ్జి, వెలగల శ్రీరాములు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజలకు ఆధార్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయాల్లోనే ఆధార్ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. అలజంగి గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని దిబ్బగుడివలస గ్రామానికి చెందిన మరడ అప్పలనాయుడు మంగళవారం సాయంత్రం పిడుగుపాటుకు గురై మృతి చెందిన విషయం విదితమే. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు బుధవారం మృతిని కుటుంబీకులను పరామర్శించి అప్పలనాయుడు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి వారిలో మనో ధైర్యాన్ని నింపారు. పిడుగుపాటుకు గురైన వ్యక్తికి ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తన చరవాణి ద్వారా ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ చింతల రామారావు, మాజీ వైస్ ఎంపిపి నీరజ, నాయకుడు అచ్యుతరావు ఉన్నారు.

మేడేను విజయవంతం చేయండి

ప్రజాశక్తి – బొబ్బిలి

స్థానిక గంటి స్మారక భవనంలో నిర్వహించనున్న మే డే వేడుకలను జయప్రదం చేయాలని ప్రగతిశీల కార్మిక సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం అన్నారు. బుధవారం మేడేకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, కార్మికులు పెద్ద ఎత్తున మేడే వేడుకల్లో పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దును ప్రతిఘటించాలన్నారు. విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ వర్గాలకు బరితెగించి తెగ నమ్ముతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. మే 1 నుండి ఐదవ తేదీ వరకూ కార్లమార్క్స్ జయంతి, మేడే జెండా ప్రదర్శనలు, సభలు, ఎర్రజెండాల ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళా మండలి రాష్ట్ర బాధ్యులు తూముల సింహాచలం, పీకేఎస్ నాయకులు నల్లి తవిటి నాయుడులు, తూముల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మే డే గోడ పత్రిక ఆవిష్కరణ

మేడే గోడ పత్రికను బుధవారం కళాసి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాసి సంఘ అధ్యక్షులు బి.అప్పలస్వామి, కార్యదర్శి డి.వర్మలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దీ చేసేంత వరకూ కార్మిక వర్గం పోరాటం చేస్తుందన్నారు. మే డే రోజు సాయంత్రం 3 గంటలకు కార్మికులచే ఊరేగింపు, 4 గంటలకు తాండ్ర పాపారాయ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వ హించనున్నామని వారు తెలిపారు. ఈ క్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షులు పి అప్పారావు, కోశాధికారి పి.రామకృష్ణ పాల్గొన్నారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కళాసి సంఘ నాయకులు

పని దినాలు 200 రోజులకు పెంచాలి

ప్రజాశక్తి– మెంటాడ

ఉపాధి పనులు ఒక్కపూట నిర్వహించి పని దినాలను 200 రోజులకు పెంచాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి లక్ష్మణరావును కలిసి వినతిపత్రం అంద జేశారు. ఉపాధి పనులను పాత పద్ధతుల్లో నిర్వహిం చాలని, టెంట్లు పనిముట్లు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మండుటెండులో పనిచేస్తున్న కూలీలకు మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. పెరుగుతున్న ధరలకునుగుణంగా కూలీరేటు సుమారు రూ.600లకు పెంచాలన్నారు. రెండు పూటల పని వల్ల చిన్న, సన్నకారు రైతులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు.

దత్తిరాజేరు: వినతిపత్రం అందిస్తున్న కార్మిక సంఘం

దత్తిరాజేరు: ఉపాధి హామిలో 200 రోజుల పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి అలవెన్స్ రద్దుచేసి మజ్జిగ, టెంట్లు గుణపాలు, పారలు, తట్టలు ఇవ్వకుండా రద్దు చేశారన్నారు. నిత్యవసర సరుకులు, రవాణాచార్జీలు పెంచారు కానీ ఉపాధి పనికి 12 రూపాయలే వేతనాన్ని పెంచారన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని కొత్తగా పెట్టిన సాఫ్ట్ వేర్‌ని రద్దుచేసి రెండు పూటలు కాకుండా ఒక పూటే పని పెట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు సుందర రావు గౌరి నాయుడు, మూర్తి, లక్ష్మి, అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువు గట్టు ఆక్రమణపై రైతుల ఫిర్యాదు

పూసపాటిరేగ : మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 196లో గల గుండం చెరువు గట్టుతోపాటు నీరుపారే వాగు స్థలం ఆక్రమణపై బుధవారం ఆయుకట్టు రైతులు స్థానిక తహశీల్దార్ ఐ. బాస్కరావుకు ఫిర్యాదు చేసారు. ఆ చెరువు కింద రైతు అయిన సాగి జగన్నాధరాజు జెసిబితో చెరువు గట్టును తవ్వించి ఆక్రమణకు పాల్పడడమే కాకుడా, సరిహద్దు రాళ్లను తొలగించి, నీరు పారే కాలువను సదును చేయించి ఆక్రమణకు పాల్పడ్డారన్నారు. ఈయనే ఆరు నెలలు క్రితం చెరువు నుండి నీరు బయటకు వెళ్లే చప్టాను కప్పేసి ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపించారు. భారీ వర్షాలు పడితే చెరువు నిండితే బయటకు పోవాల్సిన నీటికి కాలువలు లేకుండా చేసాడన్నారు. ఆ కాలువలు ద్వారా వచ్చే నీరే తమ పంటలకు, తమకు జీవనాధారమని తెలిపారు. వెంటనే స్పందించి సర్వే చేయించి కాలువలు యదాస్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికార్లుకు సమాచారం ఇచ్చారు. సర్వే చేయించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరవు స్థలాలు ఆక్రమణ దారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని విఆర్ఒకి తెలిపారు. మీ సమస్య పరిష్కరించి యదాస్థితిగా చెరువు మదుములు, కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుది రిగారు. ఫిర్యాదు చేసిన వారిలో టి. వంశీరాజు, సర్పంచ్ టి. సీతారాం, రైతులు ఉన్నారు.

ఆర్‌డిలకు అనుమతించాలి

విజయనగరం: తపాలా శాఖ ఏజెంట్ల ద్వారా పోస్టల్ రికరింగ్ డిపాజిట్లను నిలుపుదల చేయడం పట్ల పోస్టల్ ఆర్‌డి డిపాజిట్ ఖాతాదారులు చిప్పాడ ప్రభుదాస్, దామెర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల క్రితం పోస్టల్ ఆర్‌డి ఏజెంట్ల వ్యవ స్థను ఏర్పాటు చేసిందని, దానిని కొనసాగించాలని కోరా రు. ఏజెంట్ల వ్యవస్థ వలన ఆర్‌డి ఖాతాదారులు ఆల స్యం లేకుండా క్రమం తప్పకుండా ప్రతినెలా ఆర్‌డిలు చెల్లిస్తున్నారన్నారు. ఏప్రిల్ నుంచి ఆర్‌డిల సేకరణ నిలు పుదల చేయడం అన్యాయమని పేర్కొన్నారు. దీనివల్ల ఖాతాదారులకు ఇబ్బందులు కలగడమే కాకుండా ఆలస్య రుసుం కింద వడ్డీ కూడా చెల్లించవలసిన పరిస్థితి వస్తుం దన్నారు. ఏజెంట్ల ద్వారా ఆర్.డి.ల సేకరణపై తక్షణమే సరియైన నిర్ణయం ప్రకటించాలని ప్రకటనలో కోరారు.

అమ్ముడుపోయిన వైసిపి నాయకులు

డెంకాడ : మండలంలోని గుణుపూరుపేట సరయు లే అవుట్‌కు వైసిపి నాయకులు అమ్ముడు పోయారని టిడిపి మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్ ఆరోపించారు. బుధవారం ఆయన లే అవుట్‌ను పరిశీలించి వైసిపికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. కాసులకు కక్కుర్తిపడి తారక రామతీర్థ రిజర్వాయర్ డిజైన్ నుంచి ఆ లేఅవుట్ తప్పించారన్నారు. ఆ గ్రామం వద్ద 420 ఎకరాల ఆయుకట్టు, 150 ఎకరాల చెరువు గర్భం గల పెద్ద చెరువు గుండా డిజైన్ మార్పు చేయటంలో ఎవరెవరి పాత్రలు ఉన్నాయో బయటపెట్టాలన్నారు.

అసంపూర్తి నిర్మాణాలపై సెల్ఫీ ఛాలెంజ్

బొబ్బిలిరూరల్ : మండలంలోని కమ్మవలస, అలజంగి గ్రామాల్లో మూడేళ్ల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన గ్రామ సచివాలయం భవనం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాలు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల టిడిపి నాయకులు రెడ్డి రామానుజులు, రెడ్డి వెంకటరమణలు బుధవారం సెల్ఫీ చాలెంజ్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాలను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి–గజపతినగరం

: ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపి బెల్లాన చంద్రశేఖర ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ నలుమూలలు నుండి శు భాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలతో గజపతి నగరంలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పలు ప్రాంతాలలో వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్వగృహంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో శ్రావణి పాల్గొన్నారు. శ్రావణి, కౌశిక్ దంపతులకు పైడితల్లమ్మ వారి దేవస్థానం అధికారులు వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పుష్పగుచ్ఛాలిచ్చి శ్రావణికి అభినందనలు తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాలు, అభిమాన సంఘాలు ఆమెను గజమాలలతో సత్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కోలగట్ల శ్రావణి జన్మదినాన్ని పురస్కరించు కుని ఈశ్వర్ కౌశిక్ శ్రావణి దంపతులు జమ్ములో ఉన్న బంగారమ్మ ఆలయానికి లక్ష రూపాయలు, 11వ డివిజన్లో ఉన్న పైడితల్లమ్మ ఆలయానికి లక్ష రూపాయలు, గాజుల రేగలో ఉన్న సత్య ఆశ్రమానికి లక్ష రూపాయలు, బుంగ వీధిలో ఉన్న రామ మందిరానికి లక్ష రూపాయలు చొప్పున నగదును ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, జెడ్ పిటిసి కెల్ల శ్రీనివాసరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, యువజన నాయకులు బంగారు నాయుడు, అల్లు చాణక్య, కాళ్ళ సూరిబాబు, ఎఎంసి ఛైర్మన్ శశి భార్గవి, వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రావణి దంపతులను పూలదండతో సత్కరిస్తున్న సభ్యులు

ఎంఇఒ సమావేశం

వేపాడ : స్థానిక విద్యాశాఖ వనరుల కార్యాలయంలో బుధవారం ఎంఇఒ జి. శ్రీదేవి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎలా ఉండాలి? పాఠాలు ఎలా బోధించాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వహణపైన కూడా దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు

విజయనగరం: అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. నెల్లిమర్ల మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జెడ్‌పి సమావేశ మందిరంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణం, నీటి సరఫరా, గ్రామీణ ఉపాధిహామీ పనులు, విద్యుత్ సరఫరాపై సమీక్షించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్నవారికి కొత్తగా ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని, బిల్లులు వెంటవెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉపాధిహామీలో గృహ నిర్మాణానికి ఇచ్చే 90 రోజుల వేతన మొత్తాన్ని త్వరగా మంజూరు చేసేందుకు కృషి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తి చేసి, ఇంటింటికీ కుళాయిలు మంజూరు చేయాలన్నారు. జగనన్న కాలనీలకు, ఇళ్లకు త్వరితగతిన విద్యుత్ కనక్షన్లు ఇవ్వాలని, అవసరమైన చోట కొత్తగా విద్యుత్ స్తంభాలను వేయాలని సూచించారు. సమావేశంలో ఎంఎల్‌సి పెనుమత్స సురేష్‌బాబు, నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపిపి అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదుల సన్యాసిరావు, జెడ్‌పి సిఈఓ ఎం.అశోక్‌కుమార్, హౌసింగ్ పీడీ ఎస్‌వి రమణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఉమాశంకర్, డ్వామా పీడీ ఉమా పరమేశ్వరి, డిపిఒ శ్రీధరరాజా, పిఆర్ ఎస్ఇ గుప్త, ఎంపిడిఒ గిరిబాల, తాహశీల్దార్ రమణరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT AT VIZIANAGARAM
IP: 7/22

Between:
Kona Ramakrishna ... Petitioner
And :
Ravada Rama Rao and others ....Respondents

Respondents:

1. Ravada Rama Rao S/o Yerri Naidu, Hindu, aged 36 resident of Rokudu village Vizianagaram Mandalam. Vizianagaram District. Ph:9502961610
2. Undrala Venkala Ramana S/o Suryanarayana (late) Hindu, aged: 51 years, resident of Kondapalem village, Garividi Mandalam. Vizianagaram District 535101 Ph: 9618318250
3. Kaduri Surya Kala W/o Satyam, Hindu Housewife, aged: 45 years, resident of H.No 52/1 Type Quarters, Kondapalam, Garividi mandalam. Vizianagaram District - 335101 8500422843
4. Siruvuri Usha Rani w/o Raghu Varma, Hindu. Housewife, aged: 46 years, resident of H.No: 12-22. Hudco Colony, Kondapalem. Gatividi mandalam. Vizianagaram District, 535101 Ph: 8639211338.
5. Pondiripali Jyothi wife of Suribabu, Hindu, housewife, aged 40 years, resident of H.No: 104, Kondapalem village. Gorividi mandalam, Vizianagaram district 53S101. Ph: 9603089310
6. Jammu Lakshmi W/o Bangarubabu, Hindu, housewife, aged: 38 years, resident of S.C.Colony, Kondapalem. Garividi mandalam Vizianagaram District, 535101. Ph: 8985791551.
7. Pinninti Ramana S/o Adinarayana, Hindu, aged: 33 years, resident of Damarasingi Village, Nellimarala Mandalam, Vizianagaram District - 535217. Ph: 7661844123.
8. Suvvada Rama Rao S/o Appalanaidu, Hindu, aged: 50 years, resident of Chinna veedhi Jammu village, Gurla mandalam. Vizianagaram District 535217
9. Iedhala Raghu S/o Chittayya, Hindu, aged: 32 years, resident of D.NO: 4-6-39 Peddarelli veedhi, Srikakulam. Ph: 7013472967
10. Iedhala Geetha D/o Chillayya, Hindu, aged: 30 years, resident of D. NO:4-6-39. Pedda Relli veedhi, Srikakulam. Ph: 7013472967.

ఇందలి పిటిషనర్ శ్రీ కోర్టువారి వద్ద తనను ఇన్‌సాల్వెన్సీగా డిక్లే చేయమని కోరుచూ దాఖలు చేసిన దావాలో మీ యొక్క ఆక్షేపణలు దాఖలు చేయుటకు తే 02-05-2023 దీన ఉదయం 10-30 గం॥లకు మీరుగాని, మీ తరుపు లాయర్ ద్వారాగాని దాఖలు చేయవలెను. అట్లు కానిచో ఉన్న ఆధారాలతో మీ పరోక్షమున తీర్మానం చేయడమగునని ఇందు మూలకంగా తెలియజేయడమైనది.

KOMARA NIRANJANA RAO (KNJR)
ADVOCATE, VIZIANAGARAM

వేలం ప్రకటన
మహారాజశ్రీ విజయనగరం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అఫ్ ఎక్సైజ్ వారి కోర్టులో
OS 361/16 EP 7/2019

Between:
శ్రీ మీసాల అప్పలనాయుడు ....DHR
Vs
శ్రీమతి తుర్ల సన్యాసమ్మ వగైరా ....JDrs

పై నెంబరు అమలులో డిక్రీ హోల్డరు గారు డిక్రీ బకాయి వసూలు చేయు నిమిత్తం పై నెంబరు అమలు దాఖలు చేసి యున్నారు. సదరు అమలులో యీ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని **తే 14-6-2023దీన ఉదయం గం॥ 10-30ని॥** నుండి సాయంకాలం 5గం॥లలోపు పై కోర్టులో యీ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. వివరములకు DHR అడ్వకేటు గారిని గాని పై కోర్టు అమీనా గారున గాని సంప్రదించవలెను.

షెడ్యూలు : Thached House bearing Door No. 27-48, SC No. 4312 in S.No. 100/2, Situated in ward no.12, Block No.27, near Gollaveedi, Rama Mandiram in Byreddi Street, Nellimarla Village and Panchayat and mandal, Vizianagaram Dist. Measurements of Site, East to West 13 feet (4.11meteers), North to South 60 feet (18.28 Meters) total Extent is 90 Sqr. yards Thached house mesuring East to West 13-1/2 feet (4.11 Meteers) North to South 22 feet total Extent o Phached house is 297 Sqr feet (26.73 Meters) boudeed is :- East Poodemmathalli Saduru, South : Panchayat Road, West : Thached house bee-langs to Turla Ramu and Apparao, North: Panchayat Road.

Vizianagaram
Dt: 26.4.2023

Sri J. Kannam Naidu
Advocate, Vizianagaram